తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం 26 జూలై 2025 | పేజీలు : 08



Follow :

# పర్మిషన్ లేని మూడు క్లినిక్‌లు సీజ్!







- సీజ్ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ విజయలక్ష్మి
- నిబంధనలు పాటించకుంటే చట్ట పరమైన చర్యలు

**షాద్ నగర్, జూలై 25(జనంసాక్షి ):**
రకరాకాలా వ్యాపారాలు డబ్బులు దండుకోవడానికి ఒక్కో విధానం అనుసరిస్తుంటారు. అలాంటి ఓ వ్యాపారమే ప్రైవేట్ క్లినిక్ లు అని చెప్పవచ్చు ప్రజల ప్రాణాలంటే లెక్కలేకుండా ఎలాంటి పర్మిషన్ లేకున్నా దర్జాగా క్లినిక్ లు నడుపుతున్నరు కొందరు మహానుభావులు అలాంటి ఘటన తాజాగా వెలుగు చూసింది.

రంగారెడ్డి జిల్లా జిల్లేడ్ చౌదరి గూడ మండల కేంద్రంలోని ప్రైవేట్ క్లినిక్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉదంతంపై గత కొంత కాలంగా వార్తలు వస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు వార్త కథనాలకు స్పందించారు. శుక్రవారం షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ,కొందుర్గు మండల మెడికల్ ఆఫీసర్ అమృత జోసెఫ్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్‌తో కూడిన బృందం పలు ఆస్పత్రులను తనిఖీలు చేశారు. చౌదరి గూడెం మండలంలోని లక్ష్మీ ప్రసన్న క్లినిక్ మరియు రమ్య, చంద్రకాంత్, క్లినిక్ లో పర్మిషన్ లేకుండా క్లినిక్ ను నడిపిస్తున్నట్టు తేలింది. క్షుణ్ణంగా పరిశీలించి డిప్యూటీ డిఎంహెచ్ఓ వి. విజయలక్ష్మి క్లినిక్‌ను సీజ్ చేశారు. ఆ క్లినిక్ యజమానులకు వారి యొక్క క్వాలిఫికేషన్ సర్టిఫికెట్ల సహాయముతో క్లినిక్ యొక్క పర్మిషన్ ఉంటేనే క్లినిక్ తెరవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, పిహెచ్ఎన్ లూదియా, ఎంపిహెచ్ ఈఓలు మున్వర్, శ్రీనివాసులు, మేల్ హెల్త్ అసిస్టెంట్ రాఘవులు మరియు అశ్వక్ పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడ్డ ఓ మహిళను అరెస్ట్

## చోరీ సొత్తును స్వాధీన పరుచుకున్న పోలీసులు



**కుత్బుల్లాపూర్ జూలై 25 (జనం సాక్షి):** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో బంగారు ఆభరణాలు దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న ఓ మహిళను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన శుక్రవారం జగద్గురుట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయంలో డిసిపి కే సురేష్ కుమార్, బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ నరసింహ పోలీసు ఉన్నతాధికాలతో కలిసి మీడియా సమావేశం లో వివరాలు వెల్లడించారు. బేబీ అరోహి ( 21) సేల్స్ గర్ల్ గా పని చేస్తుంది. ఈమె స్వస్థలం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్పూర్ జిల్లా కాగా ప్రస్తుతం సనత్‌నగర్ పరిధిలోని మధురనగర్‌లో నివాసం ఉంటుంది.గతంలో బోరబండ ప్రాంతంలో రెండు కేసులలో నిందితురాలుగా ఉండి చర్లపల్లి జైలుకు వెళ్లి బెయిల్ పై విడుదలైంది. ఈనెల 18వ తేదీన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇల్లును దొంగతనానికి ఎంచుకున్నది. పాదరక్షకుల స్టాండ్ లో హెల్మెట్ కింద తాళం చెవినిఉంచి ఇంటి యజమానులు బయటకు వెళ్లారు. ఇలాంటి ఇలాంటి సంఘటనలు గతంలో నిందితురాలికి అలవాటు ఉండటంతో హెల్మెట్ కింద ఉన్న తాళం చెవిని గుర్తించింది. మెయిన్ డోర్ ఓపెన్ చేసుకొని బెడ్ రూమ్ లోని బీరువా తెరిచి 22.3 తులాల బంగారం వస్తువులు, ఐదు తులాల వెండి వస్తువులను దొంగిలించింది. బాధితుడు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన జగద్గిరిగుట్ట పోలీసులు, క్రైమ్ సిబ్బంది, సిసిఎస్ బాలనగర్ బృందం నిందితురాలని వల పన్ని పట్టుకున్నారు. నిందితురాలి వద్ద నుండి దాదాపు 2,21,000 విలువగల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలని అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన జగద్గిరిగుట్ట సిఐ నరసింహ, క్రైమ్ సిబ్బంది, సిసిఎస్ పోలీసులను డిసిపి సురేష్ కుమార్,ఎసిపి నరేష్ రెడ్డి లు అభినందించారు.

# ఏసీబీ వలలో జీహెచ్ఎంసీ ఉప కమిషనర్



- రాజేంద్రనగర్ సర్కిల్ 11లో అవినీతి అధికారి
- ఐదు లక్షలు డిమాండ్ చేసి 2 లక్షలు తీసుకుంటుండగా పట్టివేత

# సీఎంపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే

## బిఆర్ఎస్ భవన్‌లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద ప్రెస్‌మీట్

**కుత్బుల్లాపూర్ జులై 25 (జనంసాక్షి) :**




కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ శుక్రవారం బిఆర్ఎస్ భవన్ లో పాత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆయన ధ్వజమెత్తారు. బీసీ నాయకులు కించపరిచే విధంగా మాట్లాడుతున్నా విధానాన్ని ఆయన తప్పుపట్టారు. రకరకాల కుల వృత్తుల వాళ్లను ఎమ్మెల్యేను మంత్రులను చేశానని వ్యంగ్యంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీసీ బిల్లు ప్రవేశపెడతానని అబద్ధపు మాటలు చెప్పి వారిని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అబద్ధపు మాటలు చెప్పి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్ ను ముఖ్యమంత్రి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడిన తీరు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. విద్యాధికుడు, తెలంగాణ ఉద్యమ కారుడు బీసీ నేత దాసోజు శ్రావణ్ కుమార్ ను విమర్శించడం బీసీలపై ముఖ్యమంత్రి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందన్నారు.

# ఫ్లై ఓవర్ అండర్ పాస్‌లు స్కైవే ప్రణాళికలు





- కూకట్ పల్లి ట్రాఫిక్ సమస్యలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జోనల్ కమిషనర్ పర్యటన
- బీఆర్ఎస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం
- గత ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఎమ్మెల్యే సూచన

**కూకట్ పల్లి, జూలై 25(జనంసాక్షి ):**
కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి కేపీహెచ్‌బి, ఫతేనగర్ డివిజన్‌లలో పర్యటించారు. ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కూకట్‌పల్లిలో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లైఓవర్లు..అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంలు చేపట్టామని అయినా కూడా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లైఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేయడానికి, ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, మరియు కూకట్పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.. అదేవిధంగా మూసాపేట, ఆంజనేయనగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం మరియు కూకట్‌పల్లి, వైజంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మరియు అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు. పండాల సతీష్ గౌడ్..ఎస్సీ చిన్నారెడ్డి, ఈ ఈ రమేష్,డి ఈ శంకర్,ఏ ఈ రంజిత్.. తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంప్ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాల్లో కేసీఆర్, కేటీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆనాటి ప్రభుత్వం నిర్మించిన రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలే ఇప్పటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పని కూడా ప్రారంభించలేదని విమర్శించారు. ప్రస్తుత వర్షాకాలంలో డ్రైనేజీలు, రహదారులు ఇబ్బందికరంగా మారుతున్న నేపథ్యంలో ప్రజల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా

# వాతావరణ మార్పులపై ఒక రోజు వర్క్‌షాప్

• విజయవంతంగా నిర్వహించిన ఈఎస్ సిఐ



**ఖైరతాబాద్ , జూలై 25 (జనంసాక్షి) :** ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఈఎస్ సిఐ)లోని క్లైమేట్ చేంజ్ కేంద్రం(సీసీసీ) విభాగం ఆధ్వర్యంలో 'సస్టైనబుల్ పర్యావరణం, వాతావరణ మార్పుల కు అనుకూలంగా బిఎఫ్ఆర్ పి, జిఫ్ఆర్ పి రీబార్ రీబార్ కంపోజిట్స్‌తో ఫైబర్ రీఫోర్స్‌డ్ కాంక్రీట్ లో అభివృద్ధులు అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్ ను హైదరాబాదులోని ఈఎస్ సిఐ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించారు. అకడమియా, పరిశ్రమ, ప్రభుత్వ సంస్థలు, పరిశోధన సంస్థల నుంచి పలువురు ప్రతినిధులు ఉత్సాహం గా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రాజీవ్ బిష్ట్, డా.చంద్రకల , నరేష్, పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు హాజర య్యారు. మహీంద్రా యూనివర్సిటీ నుండి, ఇతర ప్రఖ్యాత సంస్థల నిపుణులు తమ అనుభవాలు, పరిశోధనా ఫలితాలు, ఈ నూతన పదార్థాల య దార్ధ అన్వయాలు గురించి ప్రెజెంటేషన్లు ఇచ్చారు. ఈఎస్ సిఐ డైరెక్టర్ స్వాగతం పలికిన డా.జి. రమేశ్వర్ రావు, వాతావరణ అనుకూల నిర్మాణ విధానాల అవసరాన్ని ప్రస్తావిస్తూ బిఎఫ్ ఆర్ పి, జిఫ్ఆర్ పీ, రీబార్లు వంటి ఆధునిక పదార్థాలు తక్కువ బరువుతో, తక్కువ కార్బన్ ఉద్గారాలతో, తుపానులకు, సముద్ర ప్రాంతాలకు తట్టుకొనే సామర్థ్యంతో ఉంటాయని వివరించారు.

# నాచారం డివిజన్లో జోనల్ కమిషనర్ పర్యటన



**నాచారం,జూలై 25 (జనంసాక్షి) :** నాచారం డివిజన్లోని సమస్యలపై కార్పోరేటర్ విన్నపం మేరకు శుక్రవారం డివిజన్లో పర్యటించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కి కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పలు సమస్యలను వివరించడం జరిగింది. ప్రధానంగా నాచారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో సుమారు నాలుగు సంవత్సరాల క్రితం కూల్చివేయడం జరిగిందని ఆ స్థానంలో నూతన అంగన్వాడి స్కూల్ నిర్మించాలని కోరడం జరిగింది. అలాగే నాచారం డివిజన్ వార్డు కార్యాలయాన్ని సుమారు కోటి 50 లక్షల రూపాయలతో భవన నిర్మాణం పూర్తి చేయడమైనది, కేవలం లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో వార్డు కార్యాలయం ప్రారంభించలేదని లిఫ్టు మంజూరు చేయాలని కోరడమైనది. పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన శివరేజ్ డైవర్షన్ పైప్లైన్ పనులను తొందరగా పూర్తి చేయాలని, ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దాలని, పటేల్ కుంట చెరువును సుందరీకరించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, రెడ్డి స్మశాన వాటికలో కూలిపోయిన కాంపౌండ్ వాల్ నిర్మించాలని, మిగిలిన వసతులకు నిధులు మంజూరు చేయాలని, డివిజన్లో 5 ప్రాంతాలలో ఓపెన్ జిమ్ములను మంజూరు చేయవలసిందిగా కోరడమైనది. పైన కోరిన అన్ని అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి సానుకూలంగా స్పందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్, బారాసా నాయకులు సాయి జన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దక్షతా సమితి స్నాతకోత్సవం

• ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**ఖైరతాబాద్ , జూలై 25 (జనంసాక్షి) :** నర్సులే సమాజానికి అదృశ్య శక్తులని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం మహిళా దక్షతా సమితి (ఎండీఎస్) విద్యా సంస్థలు, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నుంచి బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రుల నాలుగో స్నాతకోత్సవం నగరంలో ఘనం గా నిర్వహించినట్లు ఎండీఎస్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేవలం డిగ్రీలు తీసుకోవడమే కాదు, సాధికారతతో కూడిన మహిళలుగా ఈ సమాజానికి చికిత్స చే యడానికి అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. మరో అతిథి ఆర్‌జీవీఆర్ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిస్త్ ఐపిఎస్ మాట్లా డుతూ నర్సింగ్ అనేది కేవలం ఉద్యోగం కాదని, అదో దైవకార్యం లాంటిదన్నారు. విశిష్ట అతిథులు గా వసుధ ఫార్మా కెమ్ లిమిటెడ్ సీఎండీ మంతెన వెంకట రామరాజు, సజ్జన్ కుమార్ గోయెంకా, డాక్టర్ మహేష్ తపాడియా, సుభాష్ గోయెంకాజీ, ఎండీఎస్ ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మి, సుమన్, విమలా భూద్రుకా, మున్నా జెగెతియ, శారదా గుప్తా, జయా బహేతి, షీలా సొంతాలియా, అనిత్ అగ ర్వాల్, లక్ష్మీ కుమార, రాజశ్రీ జైన్, జ్ఞానవతి షరాఫ్, డాక్టర్ ఆకాష్ అగర్వాల్, శ్యాం సుందర్ ముందాద, శకుంతల పాల్గొన్నారు.

## వెంకిర్యాల వాగులో డీసీఎం బోల్తా

• ఈ ప్రమాదాలకు బాధ్యులేవరు
• ప్రాణాలు కోల్పోయ్యాక స్పందిస్తారా
• బ్రిజ్ నిర్మాణంలో అలసత్వమే ఇందుకు కారణంగా
• ఫోటోలకు ఫోజు ఇవ్వడం తప్ప చేసేది ఏమీ లేదు



**కొందుర్గు (జనంసాక్షి):** ప్రజల సమస్యలు పట్టించుకోవడంలో విఫలం కావడమే కాకుండా ప్రజా ప్రతినిధులు ఫోటోలతోనే సమస్యలు నయం చేస్తున్నట్టు ఫోజులిస్తారు.రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో ఖద్దరు చొక్కల నేతలు గతంలో ప్రశ్నించిన గొంతులే నేడు అంతా బాగున్నట్లు ప్రజల సమస్య తమకేమీ కనబడటం లేదని ఊహించుకుంటూ మూగబోయినట్టు కనిపిస్తున్నాయి. ఒకరు బంగారు తెలంగాణ అంటూ కాలం వెళ్లదీసారు. మరొకరు ప్రజా పాలన అంటూ కాలం గడిపేస్తున్నారే తప్ప ప్రజల సమస్యలు మాత్రం పట్టించుకున్న నాధుడే లేదు. వివిధ పార్టీ నాయకులు ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు అంటూ హడావుడిగా జిల్లా వ్యాప్తంగా బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి అన్నట్టు లగ్జరీ కార్లలో నుంచి దిగి సమస్యలు పరిష్కారం పని మాది అంటూ గ్రామాల వైపు హడావుడి చేసి గారిడి మాట లతో సభలు సన్మానాలు చేసుకుంటూ ఫోటోలకు ఫోజులిస్తు వెళ్తున్నారు.

## మహంకాళి బోనాలకు ఆహ్వానం



**ఉప్పల్ జూలై 25 (జనంసాక్షి):** మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా ఉప్పల్ మహంకాళి దేవాలయానికి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ని ఆహ్వానించిన మహంకాళి ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి,ఈ ఓ వీరేశం,సభ్యులు రాగ వేందర్ గుప్తా,గుమిడెల్లి కృష్ణ,మేనంపల్లి అండలు,అలుగుల అనిల్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఓయూ డిగ్రీ పరీక్షా ఫలితాలు విడుదల



**ఓయూ జూలై 25 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కం ట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ తెలిపారు. బిఏ ,బిబిఏ, బికామ్, బిఎస్‌సి కోర్సుల 2వ సెమిస్టర్ రెగ్యులర్, పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్టు వెల్లడించారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు స్పష్టం చేశారు.

## జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ జూలై 25 (జనంసాక్షి):** జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధి లో మంజూరు ఐన వాటికి టెండర్లు పిలిచి వర్క్ మొదలు పెట్టాలని కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.సానుకూలంగా స్పందించిన సహదేవ్ రత్నాకర్ వెంటనే టెండర్ పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

## లబ్దిదారులకు ఎల్ఓసి చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ జూలై 25(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్‌కు చెందిన మమ్మద్ అమిరుద్దీన్, డివిజన్ వివేకానంద నగర్‌కు చెందిన లక్ష్మమ్మలు అనారోగ్యంతో బాధపడు తున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ ఈ మేరకు శుక్రవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులు విజయరామిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, సంపత్ మాధ వరెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, సమ్మే నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయి, ఏసు, కుంట వేణు, చిన్న, నవీన్, శివ నాయక్, ప్రసాద్, దుర్గ పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదువుకొని

## ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

- మండల విద్యాధికారి విజయ్ కుమార్



**రాజేంద్రనగర్,జూలై25(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక సహకారంతో నోట్ బుక్స్ బ్యాగులు అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి జి. విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాల యందు యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో ఓపెన్ టెక్స్ కంపెనీ యొక్క సహకారంతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాంగే నాయక్ అధ్యక్షతన మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ తో కలిసి విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బుక్స్ స్టేషనరీ సామా గ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదు వుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్ పురుషోత్తం ఓపెన్ టెక్స్ యొక్క కంపెనీ, యూత్ ఫర్ సేవా వారు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన ప్రారంభోత్సవ

## కోలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్ జూలై 25 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ ప్రధాన మెయిన్ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నారని గత నెల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించి విన్నపించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించారు. శుక్రవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు శామీర్ పెట్, జి .మల్లేష్, జి .శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె .రాకేష్, అంజయ్య గౌడ్, వంశీకృష్ణ, ఎండి తారే, రాజేష్ పాల్గొన్నారు.

# కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను

## ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్ జులై 25 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధి లోనీ మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లా పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నా ణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచిక రమై న ఆహారాన్ని అందించి వినియోగదారుల మన్నలను పొందాలని అలాగే రెస్టారంట్ ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సోము, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి మరియు రమణి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చెయ్యండి

- మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఈ క్షణం నుంచే కృషి చేయాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో మన సత్తా చాటాలని అభ్యర్థుల గెలుపు కోసం ఐకమత్యంతో పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలోని ఎ.వి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని అందు కు పార్టీ క్యాడర్ సిద్ధంగా ఉండాలని కోరారు. ఇప్పటి నుంచే గెలుపు కోసం తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, అభ్యర్థుల గెలుపులో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం ఉండాలని కోరారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రంలో కొనసాగిన సంక్షేమ పథకాలపై వాటి ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరపాలని పిలుపునిచ్చారు. రైతుబంధు, రైతు బీమా కల్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్లు, రెండువేల పింఛన్లు, దళిత బంధు, బీసీ బందు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, గురుకుల పాఠశాలలో ఏర్పాటు, నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు, పల్లె ప్రగతి ద్వారా గ్రామాల నిర్వహణ వంటి కార్యక్రమాల పైన ప్రజల్లో విస్తృతంగా చర్చ జరిపి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును పోలుస్తూ ప్రజలకు వివరంగా చెప్పాలని కోరారు. అధికారంలో లేకపోయినా గ్రామీణ ప్రాంతాలలో పార్టీ క్యాడర్ చెదిరిపోలేదని, మన పార్టీపై, పార్టీ అధినేత కేసీఆర్ పై గట్టి నమ్మకం ఉందనే విషయం మనకు తెలుస్తుందని, ప్రజలు సైతం కేసీఆర్ ను మరువలేకపోతున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందాయని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను మరోమారు చేయొద్దని, గెలుపు కోసం శత విధాలుగా ప్రయత్నించి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గెలుపే లక్ష్యంగా పనిచేయవలసిన అవసరం ఉందని, అందుకు చిన్న కార్యకర్తతో పాటు పెద్ద నాయకుల వరకు సహకరి ంచాలని కోరారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభు త్వం పనితీరుపై పలువురు నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మోసపూరిత ప్రకటనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అట్టర్ ఫ్లాప్ అయిందని, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక చేతులెత్తేసిందని వండిపడ్డారు. నియోజకవర్గంలో సైతం నిరంకుశ తత్వ పాలన కొనసాగుతుందని, ఓ పాఠశాలలో పుస్తకాలను పంచుతామంటే కూడా పంచనివ్వని దృష్టికి చేరుకుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు నిధులు, రైతు రుణమాఫీ నిధులు అర్హత కలిగిన రైతులకు సైతం ఇవ్వలేదని ఘోరాతీ ఘోరంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని వాపోయారు. వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి చేతులెత్తేసిందని, మహిళలకు 2500 పించను ఊసే లేదని, 4000 పింఛన్ల పెంపుపై ఇప్పటికి స్పష్టత లేదని వాపోయారు. ఎక్కడ కూడా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కనిపిస్తే లేవని, కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం అర్థం లేని ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు కాలయాపన చేస్తున్నారు తప్ప, ప్రజలకు మంచి చేద్దామని ఉద్దేశం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజలు గ్రహించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ అవుతుందని, అన్ని స్థానాల్లో గెలుపొంది మరో మారు షాద్ నగర్ గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చెయ్యాలి

- పిఆర్సి ని వెంటనే ప్రకటించి అమలు చెయ్యాలి
- పెండింగ్ బిల్లులు విడుదల చెయ్యాలి
- తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ



**ఇబ్రహీంపట్నం, జూలై 24(జనంసాక్షి):** ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేసి ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ సభ్యత నమోదు కార్యక్ర మంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని రెండవ రోజు వివిధ పాఠశాలలో సభ్యత అభియాన్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, ఎస్ఎస్ ఏ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాలు వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలతో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు వడ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాపోల్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఉదారి నర్సింహా, మండల కోశాధికారి రాము, తపస్ భాద్యులు లలిత, శైలజ పాల్గొన్నారు.



**నిజాంపేట్ (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ బాచుపల్లి మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని అందించి ప్రజల నుండి మన్నన్నలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పల్పనురి విష్ణు వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి, కొసరు రవి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అంటూ వ్యాధులు

## వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 25 (జనంసాక్షి):** వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి తరచుగా వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ లాంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాలలో నీరు ఎక్కువ కాలం నిలువ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. దోమలను నివారించడానికి తరచుగా ఫాగింగ్ నిర్వహించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ ,మున్సిపల్ సిబ్బంది చారి, వెంకటేష్, జగన్ , శ్రీనివాస్, నాయకులు విటల్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను అకస్మిక తనిఖీ

## జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శనం



**బషీరాబాద్ జులై 25 (జనంసాక్షి):** బషీరాబాద్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను వికారాబాద్ జిల్లా సివిల్ సప్లై అధి కారి సుదర్శనం అకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో తరగతి గదులు,వంటగది, స్టోర్ రూమ్,మరుగుదొడ్లు,ఆర్ఓ ప్లాంట్, కం ప్యూటర్ రూమ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల పరి సరాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేసి, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.విద్యార్థినితో మాట్లాడుతూ మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా,మా అధికారులకు తెలపాలని చెప్పారు. మండల విద్యాధికారి డి.రాములు,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత ఉన్నారు.

## పారిశుద్ధ కార్మికులు సేవలు మరువలేనిది

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**కాప్రా, జూలై 25(జనంసాక్షి) :** హైదరాబాద్ నగర పరిశుభ్రతకు పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏఎస్ నగర్ డివిజన్ పరిధిలోని పార్కులో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డితో కలిసి పారిశుద్ధ కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలకెట్టును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత పాలిష్ తోషితం ఇచ్చిన తక్కువే అని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైదరాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మినగాలని కొని యాడారూ.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , పెద్దాపురం కుమారస్వామి, బేతాళ బాలరాజ్, రహీం ,సాని టేషన్ సిబ్బంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి



**కాప్రా, జూలై 25(జనంసాక్షి) :** కాప్రా డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో పర్యటించారు. గాంధీనగర్ లోని కమ్యూనిటీ హాల్ ఎదురు వీధి, పోచమ్మ ఆలయం అంతర్గత రోడ్ల సమస్య, డ్రైనేజీ, వీధి దీపాలు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ గాంధీనగర్‌లో గాంధీనగర్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ల సభ్యులు తన దృష్టికి తీసుకొచ్చిన అంతర్గత రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజి మరియు కమ్యూనిటీ హాల్ పునరుద్దరణ పనులు త్వరలో చేయిస్తానని హామీ ఇచ్చారు. గాంధీనగర్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గాంధీనగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్‌కుమార్, గాంధీనగర్ వెల్ఫేర్ మరియు యూత్ అసోయయేషన్ల ప్రతినిధులు ఎన్ మహేష్, జి.సత్యనారాయణ, ఎన్ దశరథ్, జి.హరిబాబు, మనోజ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**షాబాద్, జూలై 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని నాగర గూడలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ స్థిర ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ని వారి నివాసంలో శుక్రవారం నాగర్ గూడ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, రాఘవేందర్, గోపాల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, సతీష్, విట్టల్ గౌడ్, బల్వంత్ రెడ్డి తో కలిసి విగ్రహ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో కచ్చితంగా పోచమ్మ తల్లి, మైసమ్మ తల్లి ఆలయాలు ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ నమ్మకంతో కొలిస్తే అమ్మవారి దయ మనపై ఖచ్చితంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈసారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించిందని పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకు సేవలను విస్తరించాలి

- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో పోచంపల్లి బ్యాంకు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, జూలై 25(జనంసాక్షి):** పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 12వ బ్రాంచ్ ఇబ్రహీంపట్నం లో ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి , జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో నేషనలైజడ్ బ్యాంకుల ధీటుగా పోచంపల్లి బ్యాంకు ను ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం. రానున్న రోజుల్లో పోచంపల్లి బ్యాంకు సేవల ను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేయాలని కోరుతూ , బ్యాంకు చైర్మన్ తడక రమేష్ , కమిటికి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంకు చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ పోచంపల్లి బ్యాంకు వ్యవస్థను మొదటి బ్రాంచ్ ను ఫౌండర్ , చైర్మన్ కొంగరి భాస్కర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాడు ఏర్పాటు అయినా బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ 12 వ బ్రాంచ్ ను ఇబ్రహీంపట్నం ఏర్పాటు చేయడం చాల సంతోషముగా ఉంది. త్వరలో మరికొన్ని ప్రాంతాలలో పోచంపల్లి బ్యాంకు లను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ప్రజలకు ఖచ్చితమైన సేవలను అందించడంలో పోచంపల్లి బ్యాంకు ముందు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, సీఈఓ శ్రీనివాస్, డైరెక్టర్లు వెంకట బాలసుబ్రమణ్యం, హరి శంకర్, రమేష్, వేణు, కావ్య, భార్గవి, ఎల్ల స్వామి, కో ఆప్షన్ డైరెక్టర్లు భాస్కర్, నరసింహ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# తాండూరు టూ బీదర్‌కు బస్సు సౌకర్యం

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతోనే బస్సు సౌకర్యం
- టిపిసిసి మైనార్టీ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్



**తాండూరు జులై 25(జనంసాక్షి):** తాండూరు టూ బీదర్‌కు బస్సు సౌకర్యం కల్పించడం సంతోషకరమని టిపిసిసి మైనార్టీ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్ పేర్కొన్నారు.శుక్రవారం తాండూరు పెద్దేముల్ జహీరాబాద్ మీదుగా బీదర్ వరకు బస్సు సర్వీసును పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్సుకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిపిసిసి మైనార్టీ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్ మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు ఆర్టిసి డిపోకు వెల్లినప్పుడు తాండూరు పట్టణం నుండి బీదర్ పుణ్య క్షేత్రనికి వెల్లడానికి బస్సు సర్వీసును ప్రారంభించాలని అంతర్ రాష్ట సర్వీను తాండూరు నియోజక వర్గ ప్రజలకు అందుబాటులోకీ తీసుకురావాలని తాండూరు డిపో మేనేజర్ సురేష్‌తో మరియు రీజినల్ మేనేజర్‌తో మాట్లాడి తాండూరు పట్టణం నుండి బీదర్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించడంతో శుక్రవారం బీదర్ బస్సు సర్వీసును ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో తాండూరు డిపో నుండి బీదర్ వరకు వయ పెద్దేముల్, కుంచారం, జహిరాబాద్ మీదుగా బస్సు సౌకర్యం కల్పించడం వల్ల పెద్దేముల్, బంటారం, ధరూర్, కుంచారం, తదితర మండల ప్రలకు సౌకర్యంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. తాండూరు నుండి బీదర్ బస్సు ను తాండూరు నియోజకవర్గంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు,.తాండూరు నుండి బీదర్ కు బస్సు వేళలు తాండూరు నుండి ఉదయం 6 గంటలకు, మధ్యానం 1-30 కు, బీదర్ నుండి తాండూరు కు ఉదయం 9-30 . సాయంత్రం 5 గంటలకు బస్సు సౌకర్యం ఉండనుందని అన్నారు, ఈ బస్సు సౌకర్యానికి అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ రాష్ట కన్వీనర్ యం.డి.రియాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపధ్యక్షుడు నల్ల ఎల్లారెడ్డి, నాగులపల్లి గడం శేఖర్ పటేల్, శ్రీను, డి.వై.అరవింద్, పడగల రాజు పాల్గొనారు.

## ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఇన్వెస్టిచర్ సెర్మోనీ వేడుకలకు

## ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జూలై 25 (జనంసాక్షి):** ముందుగా కార్పొరేటర్ శ్రీమతి రజిత పరమేశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజలన చేసి ఇన్వెస్టిచర్ సెర్మోనీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, నియామక పత్రాలను అందించారు.ఈ సందర్బంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ ఆధునిక విధానంలో బోధన చేపడుతూ విద్యారంగంలో రానిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు బాల్యం నుండే చదువుతో పాటు ఆటపాటలు, సోషల్ సర్వీస్, సంస్కృతిక కార్యక్ర మాలతో పాటు నాయకత్వ భోదనలు అవసరమని అన్నారు. అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో క్రమ శిక్షణ ప్రతిభగల పౌరులుగా ఎదుగు తారని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరెస్పాండెంట్ బ్రదర్ జోసెఫ్ పసలలుకాస్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన హౌసింగ్ అధికారులు

- పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



**బొంరాస్ పేట,జూలై 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన నాగిరెడ్డి పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం హౌసింగ్ పిడి కృష్ణయ్య, డిఈ చందర్,ఎంపీడీవో వెంకన్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పిడి కృష్ణయ్య మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఆయన వెంట మండల హౌసింగ్ ఏఈ వరుణ్,పంచాయతీ కార్యదర్శి బసంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉచిత ఆరోగ్య పరిశీలన



**షాబాద్, జూలై 25 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు తగు వైద్య పరీక్షలను జరుపుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగిస్తారు అని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బండారి కీర్తి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోతుగల్‌లో ఏఐజి హాస్పిటల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ యూనివర్సిటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత కాలేయం (లివర్) స్ర్కీనింగ్, ఫైబ్రో స్కానింగ్, రక్త పరీక్షలు, బిపి మొదలగు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం సంబంధిత వ్యక్తులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాజంలో ఎక్కువ శాతం మంది మద్యానికి బానిస అవుతున్నారని అందువల్ల కాలేయం తొందరగా చెడిపోయే అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐజి హాస్పిటల్ హైదరాబాద్ వైద్యులు రచన, శ్రీదేవి ప్రసన్న, గురువయ్య, మానస,ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, పామెన నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సాగు న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

• చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల, జూలై 25 (జనంసాక్షి):** రైతులు సాగు న్యాయ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు సాగు యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, లీఫ్ సంస్థ భూమి సునీల్, భూదాన్ మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డిలు హాజరయ్యారు. భూమి సునీల్ సారథ్యంలో 'లీఫ్స్' సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చెయ్యడమే లక్ష్యంగా ఎవరికో సమైతే చట్టాలు, సంక్షేమ పథకాలు తీసుకువచ్చారో వారికి ఆ విషయాలు అవగాహన లేకపోతే ఎలా? అనే విషయాల పై ప్రతి రైతుకు సాగుకు న్యాయ సేవలు అందాలంటూ పిలుపునిచ్చారు. భూమి గంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు అని భూమి సునీల్ అన్నారు. భూభారతి చట్టం గురించి ప్రతి రైతుకీ అవగాహన కలిగించాలి. దీని కోసం నేను మొత్తం తెలంగాణ రాష్ట్రం చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు. చట్టంలో ఏముంది అనేది రైతులకు వివరించాలి. రాష్ట్రంలో మొత్తం 174 రైతు చట్టాలు ఉన్నాయి. భూమి ఉన్న ప్రతి ఒక్కరికి రికార్డ్ ఉండాలి. మన భూభారతి చట్టం దేశంలోని 18 రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఇప్పటికే రెవెన్యూ అధికారులు గ్రామాలకు వెళ్లి సమస్యల పై ఫిర్యాదులు స్వీకరించారు. భూమి ఆరోగ్యంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. రసాయనాలు ఎక్కువ వాడకుండా పంటలు పండించాలి. అందరూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూ ఆధార్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ధావల్గారి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రవీందర్ రెడ్డి, గుండాల రాములు, ముడిమ్యాల సొసైటీ వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలి

• మండల విద్యాధికారి హరిలాల్



**బొంరాస్ పేట,జూలై 25(జనంసాక్షి):** మండల కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి.ఈ సమావేశాల్లో మండల విద్యాధికారిహరిలాల్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పుస్తకాలు విద్యార్థులకు ఒక పిరియడ్ కేటాయించి చదివించాలని,ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించి,సెలవు విషయంలో ముందు రోజు సెలవు పత్రాన్ని పాఠశాల సముదాయ కేంద్రంలో అందించాలన్నారు.పిటిఎం సమావేశం ప్రతినెల నిర్వహించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని,ప్రతిరోజు విద్యార్థుల హాజరు ఎఫ్ఆర్ఎస్‌లో వేయాలన్నారు. మన మండలంలో రెండు ఆధార్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్,ఆర్పీలు నవీన్ కుమార్,జీవన్ కుమార్,సిఆర్పి సోమ్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# రైస్ మిల్లు,గోదాం ప్రారంభం

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,డీసీసీబీ చైర్మన్ కోత్తకుర్మ సత్యయ్య



**బషీరాబాద్, జూలై 25 (జనంసాక్షి):** బషీరాబాద్ మండలంలో నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం, రైస్ మిల్లు సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో పూర్తి చేసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్యయ్య తో కలిసి ప్రారంభం చేశారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల రుణాలను సకాలంలో రికవరీ చేయకపోతే చైర్మన్ లను, ఉద్యోగులను ట్రాన్స్ఫర్ చేస్తామని సభలో తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో కాశీంపూర్, లక్ష్మీనారాయణ పూర్, మంబాపూర్ గ్రామాలలో మరో మూడు సొసైటీలు మంజూరయ్యాయి,నేను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ గా ఉన్నప్పుడు రైతులు, సొసైటీ బాగుండాలని ఆనాటి నాబార్డ్ చైర్మన్ చింతల గోవింద రాజుని హైదరాబాద్ కి తీసుకువచ్చి సొసైటీకి ఆదాయం ఉండాలని చెప్పి ప్రతి సొసైటీకి గోదాం,రైస్ మిల్లు నిర్మించాలని చెప్తే అంగీకరించారు.సొసైటీలపై నమ్మకం ఉండాలని, రైతులు తీసుకున్న ప్రతి రూపాయిని కంప్యూటర్ లో పొందుపర్చాం. అధికారులు మంచిగా రికవరీ చేసి సొసైటీలను బాగుచేయాలని,సొసైటీల ద్వారా వ్యాపారాలు చేసే వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్నాం.ఉద్యోగులకు భద్రత కల్పించి, 42 శాతం,జిఒ ద్వారా చాలా మంది ఉద్యోగులనూ రేగులరైజ్ చేశాం. రైతులకు గోదాములు స్టోరేజ్ కి ఉపయోగపడుతాయి.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి కే.నాగార్జున,డిసిసిబి వైస్ ప్రెసిడెంట్ రవి గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,ఏఎంసీ చైర్మన్ జి.మాధవరెడ్డి,వైస్ చైర్మన్ చంద్ర నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలాల్ నర్సిములు గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ అశోక్ గౌతం, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు

• గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్



**షాబాద్, జూలై 25 (జనంసాక్షి):** కనుమరుగైపోతున్న బిఆర్ఎస్ పార్టీని చూసి మతిభ్రమించి మాట్లాడుతున్న పార్టీ నాయకులు అని గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం వాడటం మంచిది కాదు అని హెచ్చరిస్తూ షాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సతీష్ కు పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, పార్టీ నాయకులు గౌరీశ్వర్ ముదిరాజ్, ఆంజనేయులు, యాదయ్య, నర్సింలు, శేఖర్, ఎండి అన్వర్, ప్రశాంత్, విజయ్, నర్సింలు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ స్థలాల వేలం దుర్వినియోగం

• తీవ్రంగా విరోధిస్తున్న జనసేన
• ప్రైవేటుకు అమ్మకాలు ఆపాలి
• ప్రేమ కుమార్ డిమాండ్




**కూకట్‌పల్లి, జూలై 25 (జనంసాక్షి):** హౌసింగ్ బోర్డ్ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు వేలం ద్వారా అమ్మకానికి ఉంచటం దారుణమని, దీనిని జనసేన పార్టీ సహించదని కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హెచ్చరించారు. కేపీహెచ్ బి కాలనీ ఐదవ ఫేజ్‌లోని జనసేన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల కోసం నిర్మించిన ఇళ్ల పథకాల లక్ష్యాలను విస్మరించి, హౌసింగ్ బోర్డ్ స్థలాలను కమర్షియల్ అవసరాలకే వినియోగిస్తున్న అధికారులు తక్షణమే వైఖరి మార్చాలి," అని తెలిపారు. పాత విధానంలోనే మళ్లీ ఎంఐజి, ఎల్ఐజి , ఇ డబ్ల్యు ఎస్ కేటగిరీలకు అనుగుణంగా ఇళ్లు కట్టి తక్కువ ధరలకు అలాట్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని కాలనీల అభివృద్ధికి వినియోగించాలని, పిల్లల కోసం ఆటస్థలాలు, గ్రౌండ్లు, ఫంక్షన్ హాల్‌లు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకపోతే తీవ్ర ప్రజావ్యతిరేకత తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుల్ల శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, అంజి, సుంకర సాయి, బండి రెడ్డి క్రాంతి, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## తుంకుంట ప్రైమరీ స్కూలలో నిర్మించిన బాత్రూంలను వెంటనే తెరిపించాలి

• మేడ్చల్ జిల్లా ఆర్‌టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి



**శామీర్ పేట (జనంసాక్షి):** మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా తుంకుంట ప్రైమరి స్కూలులో కాంట్రాక్టర్ నిర్మించిన బాత్రూంను మూసివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నా రని మేడ్చల్ జిల్లా రీజినల్ ఆథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు జైపాల్ రెడ్డి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుంకుంట ప్రైమరీ స్కూలలో కాంట్రాక్టర్ నిర్మించిన బాత్రూంకు సంబంధిత అధికారులు బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహించినందునే తాళం వేసి మూసివేశారని అన్నారు.పాఠశాలలో 270 మంది విద్యార్థుల్లో 135 మంది అమ్మాయిలు ఉన్నారని, వాష్ రూం లేక తీవ్ర మనోవేదనకు గురై ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

## మానసిక ఉత్తేజానికి వ్యాయామం అవసరం

• ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, జూలై 25 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ హిల్స్ కాలనీ లో నూతన ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరం అని అన్నారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి నేత, విజయ్ భాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్, భాస్కర్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

